సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జెఎసి ఆధ్వర్యాన చేసే పోరాటానికి యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ నుంచి సమ్మెకు వెళ్తున్న సిబ్బందికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష సిబ్బంది నాలుగు నెలల జీతాలు చెల్లింపు, రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, జీతంతో కూడిన సెలవు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలకేదీ ఉద్యోగ భద్రత?

కలెక్టరేట్ వద్ద బైఠాయించిన అంగన్‌వాడీలు (ఫైల్)

- కనీస వేతనానికి నోచని వైనం
- పలు సమస్యలపై ఏళ్ల తరబడి పోరు
- నేటి నుంచి నిరవధిక సమ్మె

అంగన్‌వాడీ వర్కర్లు ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఉద్యోగ భద్రతకు నోచుకోవడం లేదు. అరకొర వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనాలు కల్పించకుండా ఉత్త చేతులతోనే పంపుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ వర్తింపజేయాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా, వాటిని అమలు చేయడానికి సిద్ధపడడం లేదు. వీటిపై అంగన్‌వాడీలు పలురూపాల్లో ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదు. సమస్యల పరిష్కారంపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్న పాలకుల వైఖరిని నిరసిస్తూ అంగన్‌వాడీలు నేటి నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 2,704 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 2,624 మంది హెల్పర్లు ఉన్నారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో 585 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. కార్యకర్తలకు నెలకు రూ.11,500, మినీ కేంద్రాల కార్యకర్తలు, సహాయకులకు రూ.ఏడు వేలు చొప్పున జీతాలు చెల్లిస్తున్నారు. పెరిగిన ధరలకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు నాలుగున్నరేళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతున్నారు. అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తాం, తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న వేతనాల కంటే అదనంగా జీతాలు ఇస్తామంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదు. జీతాలు పెంచకపోగా, హామీలు అమలు చేయకపోగా వారిపై రకరకాల పద్ధతుల్లో ప్రభుత్వం పనిభారం పెంచుతోంది. యాప్‌ల్లో వివరాలు నమోదు చేయడం వారికి ప్రతిరోజూ సమస్యగానే మారింది. సిగ్నల్స్ లేకపోవడం, సర్వర్ పనిచేయకపోవడంతో యాప్‌లతో ఇబ్బందులు పడుతున్నారు.

యాప్‌లతో అవస్థలు

అంగన్‌వాడీల పనికి సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌లతో కార్యకర్తలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైఎస్సార్ యాప్, పోషణ ట్రాకర్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ యాప్, ఫేజ్ రికగ్నేషన్ యాప్ వంటి నాలుగు రకాల యాప్‌లను తీసుకొచ్చింది. వాటిలో వివరాల నమోదుకు కార్యకర్తలు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు నాసిరకమైనవి కావడంతో యాప్ డౌన్‌లోడ్, సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్య ప్రధానంగా ఉంది. యాప్‌లను ఉపయోగించడంలోనూ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు కోరుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదు.

ప్రధాన డిమాండ్లు

- ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలి.
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలి.
- మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. అప్పటివరకు మెయిన్ సెంటర్లలో పనిచేస్తున్న కార్యకర్తలకు చెల్లిస్తున్న మాదిరిగానే జీతాలు చెల్లించాలి.
- రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.ఐదు లక్షలకు పెంచడంతో పాటు ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలి.
- హెల్పర్ల ప్రమోషన్లకు నిబంధనలు రూపొందించాలి. రాజకీయ జోక్యాన్ని నివారించాలి.
- సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చేయాలి.
- ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలి. కనీస వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలను పెంచాలి. ప్రభుత్వమే గ్యాస్‌ను మంజూరు చేయాలి.
- మూడు యాప్‌లను రద్దు చేసి, ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించేలా చూడాలి.

14న సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - పలాస

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 14వ తేదీన పలాసలో పర్యటించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు. ఆరోజు ఉదయం 10.35 గంటలకు కంచిలి మండలం మకరాంపురంలో హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.45 వరకు ప్రజాప్రతినిధులతో ఇంటరాక్ట్ అవుతారు. 10.50 గంటలకు వైఎస్సార్ సుజలధార తాగునీటి ప్రాజెక్టుని ప్రారంభిస్తారు. 11.15కు మకరాంపురంలో బయలుదేరి 11.30 గంటలకు పలాస హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 11.30 వరకు ప్రజాప్రతినిధులతో ఇంటరాక్ట్ అవుతారు. 11.40 నుంచి 11.55 వరకు కిడ్నీ పరిశోధనా కేంద్రం, 200 పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తారు. 12.05కు రైల్వే గ్రౌండ్‌కు చేరుకుని 1.25 వరకు స్టాల్స్ సందర్శన అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం 1.35కు పలాస హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 1.35 నుంచి 2.35 గంటల వరకు స్థానిక నాయకులతో ముఖాముఖి అవుతారు. 2.40 గంటలకు హెలీకాప్టర్‌లో తిరుగు పయనమవుతారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి రాధిక

పర్యటనా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో ఎస్‌పి జి.ఆర్ రాధిక సోమవారం పరిశీలించారు. హెలీప్యాడ్, బహిరంగ సభ నిర్వహించే రైల్వే క్రీడా మైదానం, కిడ్నీ ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్షించారు. రూట్‌మ్యాప్‌పై అధికారులతో చర్చించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట డిఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

సిఎం పర్యటన నేపథ్యంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ మంత్రి బి.మీనాక్షి వైద్యాధికారులను ఆదేశించారు. కిడ్నీ ఆస్పత్రిని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ హెలీప్యాడ్, కిడ్నీ ఆస్పత్రి, బహిరంగ సభ వద్ద పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రెంటికోట, వెంకటాపురం, అక్కుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్యాధికారులు టి.సునీల్ కుమార్, దేవి, శ్యామ్, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై చంద్రబాబు కపట ప్రేమ

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి - నందిగాం

సమావేశంలో మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

రైతులపై టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కపట ప్రేమ ఒలకబోస్తున్నారని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. 14 ఏళ్ల టిడిపి పాలనలో చంద్రబాబు చేసింది శూన్యమని విమర్శించారు. మండల కేంద్రంలో ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి నివాసంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 65 శాతం మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయాన్ని చంద్రబాబు దండగ అని అన్నారని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక వ్యవసాయాన్ని పండగలా మార్చిందన్నారు. విత్తనాల నుంచి పంట కొనుగోలు వరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తోందన్నారు. పంటలకు మద్దతు ధర, పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వంశధార రిజర్వాయర్‌తో శివారు భూములకు సాగునీరందిస్తామన్నారు. శివారు ప్రాంతాలకు సాగునీరు లేక ఇబ్బందులు పడినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. వంశధార కాలువకు లైనింగ్ వేసి వచ్చే ఏడాదికి నీరందిస్తామని చెప్పారు. నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఒడిశా అడ్డంకుల దృష్ట్యా గొట్టాబ్యారేజీ వద్ద ఎత్తిపోతల పథకం పనులు చేపడుతున్నామని తెలిపారు. మరో ఆరు నెలల్లో పనులు పూర్తయి వచ్చే ఖరీఫ్‌కు నీరందిస్తామని హామీనిచ్చారు. నందిగాం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ప్రయత్నిస్తామన్నారు. సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, కళింగా కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, జెసిఎస్ మండల కన్వీనర్ జె.జయరాం, సంతబొమ్మాళి జెడ్‌పిటిసి పి.వసంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

పలాస : తుపాను, కరువుతో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని వామపక్షాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాశీబుగ్గలోని ఒక ఫంక్షన్ హాలులో వామపక్షాలు, రైతుసంఘాల ఆధ్వర్యాన సిపిఐ నాయకులు చాపర వెంకటరమణ అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడిపిక్కలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొబ్బరి, మునగ అంతర పంటలకు తోడ్పాటును అందించాలని కోరారు. వంశధార కుడి కాలువ ద్వారా సాగునీటిని శివారు ప్రాంతాలకు అందించాలని, కాలువను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలన్నారు. జీడి ప్రాసెసింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు ఎం.మల్లేశ్వరరావు, న్యూడెమోక్రసీ నాయకులు ఎం.భీమన్న, రైతుసంఘం నాయకులు హడ్డి మాష్టారు, జీడి రైతుసంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, ఆమదాలవలస

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. ఇందులో భాగంగా జిల్లా కోర్టు నుంచి జిల్లాపరిషత్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో డిఆర్‌ఒ గణపతిరావుకు వినతిపత్రం అందజేశారు. ఆమదాలవలస కోర్టులో విధులు బహిష్కరించి బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ని సూర్యారావు మాట్లాడుతూ ఈ చట్టం సామాన్య ప్రజలకు గొడ్డలిపెట్టు వంటిదన్నారు. ఈ చట్టం రద్దు కోసం అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ వరకు న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాపర విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ చట్టం రద్దుకు రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లు ఏకతాటిపై నిలబడి నిరసనలు చేస్తున్నాయన్నారు. సివిల్ కోర్టుల పరిధి నుంచి పూర్తిగా లిటిగేషన్ తప్పించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ట్రిబ్యునల్‌కు అధికారిని నియమించి లిటిగెంట్ పబ్లిక్ ఆస్తిపై హక్కుల పరిష్కార తీర్పును వెలువరించే అధికారం ఇవ్వడం అన్యాయమన్నారు. దీనివల్ల న్యాయవాదుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రాము, ఎం.భవానీ ప్రసాద్, బిసి న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, న్యాయవాదులు తమ్మినేని అన్నంనాయుడు, వి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఐదు రోజుల్లోనే నగదు జమ

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి
- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - నరసన్నపేట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం రైస్ మిల్లులకు చేరుకున్న ఐదు రోజుల్లోనే వారి ఖాతాలో నగదును జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో గల తహశీల్దార్లు, సిఎస్‌డిటిలు, మండల వ్యవసాయాధికారులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతాంగ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపేందుకు రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తోందని చెప్పారు. ధాన్యం అమ్మేందుకు వచ్చిన రైతులు ఎక్కడా ఇబ్బందులు పడుతున్నారనే ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జెసి నవీన్

లాయర్ల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తోందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. లా నేస్తం ఆరో విడత నిధులను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు సోమవారం జమ చేశారు. కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ లా పట్టా తీసుకున్న తర్వాత తొలి మూడేళ్లు న్యాయవాదిగా స్థిరపడేందుకు 'లా నేస్తం' పథకాన్ని వర్తింపజేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో అర్హులైన 58 మంది జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లో నెలకు రూ.ఐదు వేలు చొప్పున ఆరు నెలలకు రూ.30 వేలు చొప్పున జమ చేసినట్లు తెలిపారు. 58 మంది అర్హులకు రూ.17.40 లక్షలు జమ చేసినట్లు చెప్పారు. న్యాయవాదిగా వృత్తిలో రాణించడానికి ఈ ఆర్థికసాయం ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో న్యాయవాద వృత్తికి గౌరవప్రదమైన స్థానం ఉందని, యువ న్యాయవాదులు వృత్తిపై గౌరవాన్ని పెంచడానికి మరింత నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, బిసి సంక్షేమ అధికారి అనురాధ, పలువురు అధికారులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- 'స్పందన'లో కాంగ్రెస్ నాయకుల వినతి
- 250 వినతులను స్వీకరించిన జెసి నవీన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాభావంతో, పంటలు చేతికొచ్చే సమయంలో తుపానుతో జిల్లాలోని రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడి నాగభూషణం, అంబటి కృష్ణ, రెల్ల సురేష్ కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 250 వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్‌ఒ గణపతిరావు, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ వినతులు స్వీకరించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందికి ప్రభుత్వం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు ఎ.గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం కోరారు. నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందికి నివాసం ఉండడానికి ఇళ్లు, ఇళ్లస్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబందులు ఎదుర్కోటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 నుంచి నగరపాలక సంస్థ పరిధిలోని పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు చెల్లించాలని కోరారు. మందస గిరిజన సంక్షేమ శాఖలో ఎటిడబ్ల్యుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల జెఎసి నాయకులు బి.ప్రభాకరరావు, గణేష్ వినతిపత్రం అందజేశారు. పెద్దఎత్తున మామ్మాళ్లు వసూలు చేస్తూ డబ్బులు ఇవ్వని వార్డెన్లను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పొందూరు ఎంపిడిఒ సీపాన హరిహరరావుపై పలు పంచాయతీల సర్పంచ్‌లు ఫిర్యాదు చేశారు. మండలంలోని తోలాపికి చెందిన సీపాన హరిహరరావు ఎంపిడిఒగా పనిచేస్తూ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పంచాయతీ అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని గోరింట సర్పంచ్ చింతాడ శ్రీలక్ష్మి, పిల్లలవలస సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు, తుంగపేట సర్పంచ్ పప్పల వేణుగోపాలం, మలకాం సర్పంచ్ జాడ శ్రీనివాసరావు, తాడివలస సర్పంచ్ తమ్మినేన మణెమ్మ ఫిర్యాదు చేశారు. సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర విఆర్‌ఒపై కొత్తూరుకు చెందిన షావుకారి జోగారావు ఫిర్యాదు చేశారు. వడ్డితాండ్ర రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 6/7 సిలో తనకు 13 సెంట్లు భూమి ఉండగా రికార్డులు తారుమారు చేసి నాలుగు సెంట్లు మాత్రమే చూపిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి రికార్డులు సరిచేయాలని కోరారు. ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జెసి నవీన్ అధికారులను ఆదేశించారు. వినతుల పరిష్కారంలో అలసత్వం చూపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఇఒ వెంకటేశ్వరరావు, డిఎస్‌ఒ వెంకటరమణ, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న తేజేశ్వరరావు

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.A.224/2022 in O.S.236/2010

Between:- **Sura Umavathi** ...Petitioner/D.6
And:- **Bendi Venkata Satyanarayana @ Venkati And others** ...Respondent/plaintiff/Defendants

To,
R-10. Bendi Anusha d/o late Bendi Govidnarjaulu @ Raghu Hindu, aged 21 years, Bendivanipeta village, Etcherla mandal, srikakuklam district
పై నెంబరు దావాలో పైనల్ డిక్రీ పిటిషన్‌లో మీకు నోటీసులు సర్వీస్ గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తం **తేది 22-12-2023న** వాయిదా యున్నది గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10.30 గం॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరుచు కొనవలెను. లేనియెడల మీపరోక్షమున విచారించి తీర్మానించచడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

P. VENKATA RAMANARAO
Dr. SURA APPALANAIDU
KUNA KASAVAYYA
Advocates, Srikakulam,
Cell: 9441180374.

బహిరంగ ప్రకటన

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I. P. 26 / 2023

Between :- **Korada Govinda Rajulu** ...Petitioner.
And :- **Potnuru Upendra Rao and others** ...Respondents
To.
R-1: Potnuru Upendra Rao, S/o. Late Krishna Murty, Kaki Veedhi, Srikakulam Town and District.
R-2: Korada Kantha Rao, S/o. Satyanarayana, Kaki Veedhi, Opp. Maharshi Vidyalaya, Srikakulam.
R-3: Korada Ganapathi Rao, S/o. Satyanarayana, Behind Old Age Home, Near Peddamma Thalli Temple, Collector's Office Road, Srikakulam town and District.
R-4: Tangudu Thavudu, Behind Oldage home, Near Peddamma Thalli Temple, Collector's Office Road, Srikakulam.
R-5: Gudla Uma Maheswari, W/o. Guptha, R/at. Kaki Veedhi, Srikakulam Town and District.
R-6: Gudla Venkata Ramana Guptha, Kaki Veedhi, Srikakulam Town, Mandalam and District.
R-7: Potnuru Suryanarayana, S/o. Late Krishna Murty, Thumma Veedhi, Srikakulam Town & District.
R-8: Gudla Manmadha Rao, S/o. Late Jagga Rao, Kaki Veedhi, Opp. Maharshi Vidyalaya, Srikakulam Town and District.
R-9: Gembali Vasudeva Rao, Opp. Z.P. Office, APHB Colony, Srikakulam Town & District.
R-10: Kinthali Dilli Rao, Manguvari Thota, Srikakulam Town, Mandalam and District.
R-11: Pulgam Rama Lingeswara Rao, Opp. Church, Near Water Tank, Compost Colony Down, Srikakulam.
R-12: Podugu Savara Raju, Balijepallivari Street, Chinna Bazar Road, Srikakulam Town and District.
R-13: Desella Madhusudhan Rao, S/o. Rama Raju, Nakka Veedhi, Srikakulam Town and District.
R-14: Chintha Venkata Siva Rama Reddy, S/o. Kanika Reddy, Behind Old Age Home, Near Peddamma Thalli Temple, Collector's Office Road, Srikakulam.
R-15: Tankala Mallikharjuna Rao, Besides Kinnera Theatre, behind Ayyamgari Bakery, Kaki Veedhi, Srikakulam.
R-16: Suru Srinu, Near Rama Mandiram, Main Road, Arasavalli Village & Post, Srikakulam.
R-17: Sunkari Srinu, Gajula Veedhi, Srikakulam.
R-18: Simhadri Ramana Murty, S/o. Rameswara Rao, Nakka Veedhi, Srikakulam Town and District.
R-19: Narayanasetty Kiran Kumar, Chinna Bazar Road, Srikakulam.
R-20: Konchada Vidhya Sagar, P.N. Colony, Srikakulam Town, Mandalam and District.
R-21: Pakki Prasada Rao, Opp. Maharshi Vidhyalayam, Patha Srikakulam, Srikakulam Town & District.
R-22: Dasari Ramanayya, Vizianagaram Town, Mandalam and District.
R-23: Muddada Ramu, Besides Maharshi Vidyamandir, Kaki Veedhi, Srikakulam Town & District.
R-24: Baratam Sai Ram, Pedda Baratam Street, Srikakulam.
R-25: Bonu Sankara Rao, S/o. Late Venkata Rao, C/o. Vijaya bhanu Steel Traders, Besides Sunrise Hotel, Arasavalli Road, Srikakulam Town and District.
R-26: Vysyaraju Ananda Raju, R/at. Behind Deepamahal, Bankers' Colony, Srikakulam Town & District.
R-27: Gangu Ganesh, Near Rama Mandiram, Kothapeta, Srikakulam Town and District.
R-28) Nethinti Ananda Rao, C/o. The Principal, Santhinikethan School, Gunapalem, Srikakulam Town & District.
R-29: Silla Taraka Rama Rao, Manguvari Thota, Srikakulam Town and District.
R-30: Kinthali Venkata Ramana, Advocate, Amadalavalasa Town, Mandalam, Srikakulam District.
R-31: Varanasi Ramana, S/o. Late Guru Murty, Besides Shiridi Sai Sweets, Opp. Maharshi Vidya Mandir, Z.P. Road, Srikakulam.
R-32: Kasingh Khan, MIG-271, Compost Colony, Behind Zilla Parished, Srikakulam Town & District.
R-33: Varanasi Srinivasa Rao, S/o. Narayana Murty, Santhana Lakshmi Towers, Behind Old age home, Collector Office Road, Srikakulam Town, Mandalam and District.
R-34: Kuna Appa Rao, APHB Colony, Opp. Zilla Parished, Srikakulam Town and District.
R-35: Sana Kiran Kumar, Amadalavalasa Town, Mandalam and Srikakulam District.
R-36: Chinthada Gandhi, Bodemmatalli Temple, Srikakulam Town and District.

పై నంబరు పిటిషను లో పిటిషనర్ తనను Insolvent person గా Declare చేయించమని కోరుచు పై కోర్టులో I.P. 26/2023 నంబరుగా పిటిషన్ పై దాఖలు చేయగా, సదరు పిటిషన్ లో పై respondents కు నోటీసు నిమిత్తం మరియు జనరల్ నోటీసు నిమిత్తం పై కోర్టు తే **08-01-2024 దీ కి వాయిదా అయి వున్నది.** కావున ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల **తే 08-01-2024 దీని పగలు 10-30 గంటలకు** పై కోర్టులో హాజరై వారికి గల ఆక్షేపణ తెలియపరచుకో వలెను. లేనియెడల పిటిషనర్ పరమున శ్రీ కోర్టు వారు ఆర్డరు జారీ చేయుదురు అని యీ బహిరంగ ప్రకటన మూలంగా జన యావన్మంది తెలియ జేయడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
ADVOCATES,
SRIKAKULAM,
CELL: 9440156922

బెల్లాన్ని కొనుగోలు చేస్తున్న సత్యవతి

సేంద్రియ బెల్లం ఆరోగ్యానికి మేలు

పిసిసి ఉపాధ్యక్షులు సత్యవతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

సేంద్రియ పద్ధతుల్లో తయారు చేసిన బెల్లం ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని పిసిసి ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ నక్క చిరంజీవి ఆధ్వర్యాన సేంద్రియ బెల్లం స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసిన సత్యవతి స్టాల్‌ను సందర్శించి సేంద్రియ బెల్లాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్నేళ్లుగా తాను సేంద్రియ బెల్లం, బెల్లం పొడిని వాడుతున్నానని తెలిపారు. సేంద్రియ పద్ధతుల్లో తయారు చేసిన బెల్లం రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలే చేకూరుస్తుందని అన్నారు. పిసిసి ప్రధాన సనపల అన్నాజీరావు మాట్లాడుతూ మండలంలోని నిమ్మతొర్లాడ, కొరపాం, చేపేనపేట తదితర గ్రామ రైతులు ఎరువులను వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో చెరకును పండించి సేంద్రియ బెల్లాన్ని తయారు చేస్తారని, ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొడ్డేపల్లి గోవింద గోపాల్, బస్వా షణ్ముఖరావు, లఖినేని నారాయణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నర్సింహులు

అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి సత్వరమే ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సనపల నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని రామలక్ష్మణ కూడలి వద్ద సోమవారం అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం అగ్రిగోల్డ్ బాధితులను న్యాయం చేస్తానని నమ్మించి గడచిన నాలుగున్నరేళ్లుగా హామీని నెరవేర్చకుండా మోసం చేశారని విమర్శించారు. ఈ నెల 18న రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.జయసింహ, కార్యదర్శి కె.రాజారావు, జిల్లా అధ్యక్షులు పి.గోవిందరావు, ఐ.వి.రమణ, కె.శ్రీనివాసరావు, ఎ.సూరయ్య, జె.వి.రమణ, కె.శ్రీనివాసరావు, ఎం.యుగంధర్, కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కవిటి : పథకాల ఛార్టును ప్రదర్శిస్తున్న విజయ

ప్రజాశక్తి- కవిటి

రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అవినీతిరహితంగా సంక్షేమ పథకాల అమలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, దానికి ఆర్థికసాయం, మహిళలకు ప్రత్యేక గుర్తింపు వైసిపి ప్రభుత్వంలోనే సాధ్యమైందని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. మండలంలోని నెలవంకలో జగనే ఎందుకు రావాలి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. పంచాయతీలో అందించిన సంక్షేమ పథకాల ఛార్ట్‌ను ప్రదర్శించాడు. అనంతరం గ్రామంలో కలియ తిరుగుతూ వైసిపి ప్రభుత్వం విధి విధానాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, పూర్తిస్థాయిలో అమలు జరిపిన మేనిఫెస్టో వివరాలు ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలు తెలియజేసే పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎఎబి చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి పూడి నేతాజీ, ఎఎంసి వైస్ చైర్మన్ నీలయ్య, సర్పంచ్ దుర్గాసి గౌతమి, ఎంపిటిసి డి.దూదమ్మ, శ్రీరాములు, దుర్గాసి కుమార్ మోహన్‌రెడ్డి, జల్లు యుగంధర్, ఇందు శేఖర్ వర్మ, శివ బిసాయి, ఇఒపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి పాల్గొన్నారు.

పోలాకి : మండలంలోని ఉరజాం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఈ మేరకు గ్రామంలో జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వశాంతి హైస్కూల్ డైరెక్టర్ మెట్ట జనార్ధనరావు దంపతలు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రూ.35 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వైసిపి మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, ఎఎంసి చైర్మన్ దుంపల భాస్కరరావు, సర్పంచ్ కణితి సత్తిబాబు, ఆర్.త్రినాథరావు, చింతాడ ఉమా, కోట అప్పారావు, ఇఒపిఆర్‌డి పద్మావతి, ఎపిఎం రాజారావు పాల్గొన్నారు.

లావేరు : మండలంలోని మురపాకలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ జగనే ఎందుకు రావాలి కార్యక్రమాని నిర్వహించారు. సచివాలయం వద్ద వైసిపి జెండాను ఎగురవేసి సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, మాజీ ఎంపిపి జి.రాజినాయుడు, జెఎసి ఇన్‌ఛార్జి మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి పి.లక్ష్మణరావు, ఎంపిటిసి తేనెల విద్యాసాగర్ పాల్గొన్నారు

పొందూరు : బోర్డును ప్రదర్శిస్తున్న రమేష్‌కుమార్

పోలాకి : బోర్డును ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

పొందూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ అన్నారు. మండలంలోని మండలం తండ్యాంలో సోమవారం వై నీడ్ ఎపి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో వివిధ పథకాల లబ్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సీపాన హరిహరరావు, ఇఒపిఆర్‌డి సింహాచలం, ఎంపిటిసి ప్రతినిధి వడగా మోహనరావు, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైసిపి మండల జెసిఎస్ బాడాన వెంకటకృష్ణారావు, గూనాన కృష్ణ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డే మా నమ్మకమని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని పెద్దబమ్మిడి సచివాలయంలో జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి ప్రజలకు వివరించారు. అనంతరం వైసిపి జెండాని అవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ బమ్మిడి గణపతి, జెఎస్‌సి కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని నిలిపివేయాలి

నిరసన తెలుపుతున్న ఐలు నాయకులు

ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు మోహనరావు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం అమలును నిలిపివేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి మోహనరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం సిటిజన్ ఫోరం పెన్షనర్ల సంఘం సంయుక్తంగా ఐలు ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 151 జిల్లా కోర్టులు, 131 సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు, 271 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులతో కలిపి 553 సివిల్ కోర్టులు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ చట్టం అమలులోకి వస్తే 553 కోర్టుల్లో సివిల్ కేసులు కేసులను దాఖలు చేయడానికి వీలుండదని అన్నారు. వీటి స్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రిబ్యునల్ చొప్పున 26 ట్రిబ్యునల్‌లో మాత్రమే రాష్ట్రంలోని కేసులను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని రైతు సంఘం నాయకుడు సనపల అన్నాజీరావు, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్ధనరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సురవరపు సిమ్మినాయుడు, కాగితాపల్లి సంజీవరావు, కె.జనార్ధనరావు, హెచ్.వి.సత్యనారాయణ, బి.వి.రమణమూర్తి, వాసుదేవరావు, కె.షణ్ముఖరావు, బొడ్డేపల్లి గోవిందగోపాల్ పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షకు స్పందన

ఇచ్ఛాపురం: స్థానిక జ్ఞాన భారతి విద్యా సంస్థ సీనియర్ సెకండరీ స్కూల్‌లో విద్యార్థులకు హమ్మింగ్ బర్డ్ ప్రతిభా పరీక్ష సోమవారం నిర్వహించారు. హమ్మింగ్ బర్డ్ న్యూఢిల్లీ సంస్థ ఆధ్వర్యాన గణితం, సైన్స్‌పై ప్రతిభా పరీక్ష నిర్వహించారు. విద్యా సంస్థల కార్యదర్శి జోహార్ ఖాన్ ఆధ్వర్యాన 3 నుంచి పదో తరగతి వరకు గణితంకు 250 మంది, సైన్స్ 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రతిభా పరీక్షల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వి.రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, ఎఒ ప్రేమ్‌సర్తాజ్ ఖాన్, మేనేజర్ ప్రమోదకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్ష రాస్తున్న విద్యార్థులు

వీక్షిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

'వికసిత భారత్' వీక్షణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

భారత ప్రధానమంత్రి సోమవారం నుంచి ఆవిష్కరించిన 'వికసిత్ భారత్-2024' అనే కార్యక్రమాన్ని విశేషాలను ఆన్‌లైన్‌లో తిలకించి తెలుసుకునేందుకు టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్, ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్సాహం వ్యక్తం చేశారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యాల నుద్దేశించి భారత ప్రధాని ప్రసంగించారన్నారు. 400 వరకు విద్యార్థులు ఈ ప్రసంగాన్ని తిలకించారని నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అసోసియేట్ డీన్ డాక్టర్ డి.యుగంధర్, సిఎస్ఒ హెచ్ఐడి డాక్టర్ యు.డి.ప్రసన్న, ఎస్.భాస్కరబాబు, శాక్ కో-ఆర్డినేటర్ జె.సురేష్ కుమార్, అధ్యాపకులు టి.చలపతి, గిరీష్‌లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటు అవసరం

ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాలలో పలు కోర్సుల్లో చదువుతున్న జూనియర్లకు పూర్వ విద్యార్థుల తోడ్పాటు అందించి వారి భవిష్యత్‌కు మార్గదర్శులు కావాలని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు అన్నారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్, ఎంటెక్, ఎంబిఎ కోర్సులు పూర్తిచేసి అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో, వివిధ రంగాల్లో, పలు హోదాల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులు హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఐతమ్ 19వ పూర్వ విద్యార్థుల సదస్సు సోమవారం నిర్వహించారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి- నరసన్నపేట

వైసిపి నుంచి పలు కుటుంబాలు సోమవారం టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో సారవకోట మండలం ముగుపురం గ్రామం నుంచి బిసి రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, బూడితి దామోదర్, మాజీ సర్పంచ్ యజ్జల లచ్చయ్య ఆధ్వర్యాన ఆరు కుటుంబలు టిడిపి తీర్థం పుచుకున్నారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి టిడిపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిఒక్కరూ గ్రామ స్థాయిలో టిడిపి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఐటిడిపి కన్వీనర్ సురవరపు తిరుపతిరావు, సాధు కృష్ణారావు, ఇసై నాగరాజు, ముఖలింగం పాల్గొన్నారు.

పార్టీ కండువా వేస్తున్న రమణమూర్తి

పరామర్శిస్తున్న ప్రసాదరావు

మంత్రి ధర్మాన పరామర్శ

నందిగాం: మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసిపి జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమవారం పరామర్శించారు. నందిగాంకు చెందిన ప్రగడ కృష్ణస్వామి, పెంటూరుకు చెందిన పిన్నింటి మనోజ్ కుమార్, అట్టాడ ప్రభాకర్ రావు నాయుడు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు వైసిపి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వీరి వెంట కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, నందిగాం సర్పంచ్ జె.జయరాం, ఎంపిటిసి అంబోడి విష్ణు ఉన్నారు.

ఘనంగా శ్రీకాంత్ జన్మదినం

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక రాజా వీధిలోని వైసిపి కార్యాలయంలో గోగుల వరప్రసాదరావు నాయుడు ఆధ్వర్యాన తూర్పు కాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో పళ్లు, రొట్టెలు, పౌష్టికాహారం అందించారు. పేద వృద్ధులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే వెయ్యి మందికి అన్నదానం చేశారు. విలేకరులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పడాల లక్ష్మణరావు, కుంచాల నూకరాజు, పిన్నింటి రామారావు నాయుడు, జడ్డు రామకృష్ణ, వై.గోవిందరావు, కె.వలిసినాయుడు, రౌతు సాయి, ఆర్.కె.నాయుడు, లోతుగెడ్డ జనార్ధన్, కె.రమణ, చుక్క రాంబాబు పాల్గొన్నారు.

కొత్తూరు : కేక్‌ను కట్ చేస్తున్న వరప్రసాదరావు నాయుడు

మెళియాపుట్టి : ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖరరెడ్డి ఇంటి వద్ద తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ముందుగా వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం 50 మందికి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, ఎంపిటిసి సవర రవికుమార్ పాల్గొన్నారు.

ఆమదాలవలస : వినతిపత్రం అందజేస్తున్న సత్యవతి

తుపాను బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మిచౌంగ్ తుపాను బాధిత రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని అందించి వెంటనే ఆదుకోవాలని పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ప్రభుత్వానికి కోరారు. ఈ మేరకు తహశీల్దార్ ఎస్.గణపతిరావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుపాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికందొచ్చిన పంట నీటిపాలు అయ్యిందని, ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు మాట్లాడుతూ రైతులు అప్పుల బారిన పడకుండా ప్రభుత్వం త్వరితగతిన నష్టపరిహారాన్ని అందజేసే ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ బస్వా షణ్ముఖరావు, లఖినేని సునీల్‌కుమార్, సనపల నర్సింగరావు పాల్గొన్నారు.

పలాస : రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వర రావు ఎస్.శ్యామసుందరరావు, కొర్ల హేమారావు చౌదరి, సురేష్, తంగుడు వీర్రాజులు ఆర్‌డిఒ భరత్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

టెక్కలి : తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ నూరల్ కమల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, నందిగాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.వెంకటరమణ, శాసుమహంతి ధర్మారావు, కవిటి గోపాలకృష్ణ, దాట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

ఎండల మల్లన్న సన్నిధిలో స్పీకర్

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మండలంలో రావివలస ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయాన్ని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం దర్శించుకున్నారు. ఈయనకు పూర్ణకుంభంతో ఆలయ కమిటీ చైర్మన్ సర్లాన సుధాకర్, ఇన్‌ఛార్జి ఇఒ జి.ప్రసాదబాబు స్వాగతం పలికారు. అలాగే జిల్లా నలుమూలల నుంచి యాత్రికులు వేకువజామున నుంచే తరలివచ్చారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. డిఎస్‌పి బాలచంద్రారెడ్డి ఆధ్వర్యాన సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్ఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దర్శించుకుంటున్న స్పీకర్ సీతారాం

అధికారులను కలిసిన కీర్తికుమార్

టెక్కలి : తనకు చెందిన వ్యవసాయ భూమిలో జరిగిన నష్టానికి నష్టపరిహారం అందిస్తామని సబ్ కలెక్టర్ నూరల్ కమర్ హామీనిచ్చారని మండలంలోని బన్నువాడకు చెందిన రైతు వట్టికూళ్ల కీర్తికుమార్ తెలిపారు. ఈ మేరకు సబ్ కలెక్టర్‌ను సోమవారం కలిసి తనకు జరిగిన అన్యాయంపై వివరించారని అన్నారు. సబ్ కలెక్టర్ స్పందించి సర్వే చేపట్టి రాళ్లు వేసి పనులు చేపడతామని హామీనిచ్చారని అన్నారు. తహశీల్దార్, ఎంపిడిఒ లకూ వినతిపత్రాలను అందజేశానని తెలిపారు.

19న లావేరు మండల సమావేశం

లావేరు : ఈ నెల 19న లావేరు మండల సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ కుప్పిలి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి లుట్ట అమ్మజమ్మ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విధిగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పూర్తి సమాచారంతో అధికారులు హాజరుకావాలని అన్నారు.

పోలీస్ స్పందనకు 45 వినతులు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎఎస్‌పి విఠలేశ్వరరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ స్పందన కార్యక్రమంలో 45 వినతులు వచ్చాయని అడిషనల్ ఎస్‌పి టి.పి. విఠలేశ్వరరావు తెలిపారు. కుటుంబ తగాదాలు 10, పౌర సంబంధమైనవి 8, ఆస్తి తగాదాలకు సంబంధించినవి 7, పాతవి 8, చిటింగ్‌పై 2, ఇతరత్రా పలు అంశాలపై 10 అందాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీ అర్జీలు విషయాలు అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులకు తక్షణమే ఫోన్ ద్వార సమాచారం అందించారు. చట్టప్రకారం ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి నివేదించాలన్నారు.

దుస్తులను పంపిణీ చేస్తున్న రంజిత్‌కుమార్

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పొందూరు: మండలంలోని లోలుగు ఉపహార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన విద్యార్థులకు సంస్థ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్‌కుమార్ సోమవారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ఏరియా మేనేజర్ బి.ఎం.పాల్, కో-ఆర్డినేటర్ ఏసుదాసు, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ లోపింటి అప్పారావు, దీపు, అమృష్, లిమ్మా, మోహన్, ఉగాది, శ్రీను, స్వాతి పాల్గొన్నారు.

ముగిసిన ఎస్ఎ పరీక్ష

టెక్కలి : విద్యాశాఖ ఆధ్వర్యాన ఒకటి నుంచి పదో తరగతి వరకు గత నెల 28న ప్రారంభించిన ఎస్ఎ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. పరీక్షలు ప్రారంభమైన మరుచటి రోజు నుంచే పాఠశాలల సముదాయాలు నిర్వహించడంతో రెండు రోజుల పాటు పరీక్షల నిర్వహణ జరగలేదు. దీనికి తోడు మిచౌంగ్ తుపాను కారణంగా రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో పరీక్షలు వాయిదా పడ్డాయి. విద్యార్థులు రాసిన జవాబుపత్రాలు మూల్యాంకనం చేపట్టి మార్కులు ప్రగతిపత్రంతో పాటు, ఆన్‌లైన్‌లోనూ నమోదు చేసే ప్రక్రియకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వివరించనున్నారు.

చిరస్మరణీయుడు రాజగోపాలరావు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు జిల్లా సస్యశ్యామలానికి కృషి చేశారని హరిశ్చంద్రపురం, ఎత్తురాళ్లపాడు, రేగులపాడు సర్పంచ్‌లు గురుగుబెల్లి కేశవరావు, తలగాన గణపతిరావు, సీపాన సోమేశ్వరావులు అన్నారు. మండలంలోని హరిశ్చంద్రపురం కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజగోపాలరావు విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజగోపాలరావు ఆరు పర్యాయాలు పార్లమెంట్ సభ్యులుగా ఏకధాటిగా పనిచేసి అనేక బృహత్కరమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. తనకు కేటాయించిన మంత్రి పదవిని సైతం వదిలేసి జిల్లాకు వంశధార ప్రాజెక్టు తీసుకువచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయరాన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు బగాది దివాకర్, పూజారి సత్యం, గురుగుబెల్లి కన్నయ్య, వ్యవసాయాధికారి పూజారి సత్యనారాయణ, కళింగ పెద్దలు బల్లి కామరాజు, శేషగిరిరావు, బగాది సూర్యనారాయణ, ఉప్పాడ పూర్ణారావు పాల్గొన్నారు.

రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్‌లు

బిఎస్ఎఫ్ జవాను మృతి

రామారావు (ఫైల్)

కోటబొమ్మాళి: మండలం లోని కొత్తపల్లికి చెందిన దుబ్బ రామారావు (36) కిడ్నీ సమస్యతో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ జిబిహెచ్ జనరల్ ఆస్పత్రిలో మృతి చెందారు. ఈ విషయమై బిఎస్ఎఫ్ అధికారులకు సోమవారం కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రామారావు రాజస్థాన్ ఉదయ్‌పూర్ 162 బెటాలియన్‌లో పనిచేస్తున్నాడు. విధుల్లో ఉన్న సమయంలో కడుపు నొప్పి రావడంతో ఆస్పత్రికి అక్కడి అధికారులు తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సిబ్బంది కిడ్నీ పని చేయడం లేదని, డయాలసిస్ చేయాలని చెప్పారు. ఇదే విషయం భార్య దివ్యభారతికు అధికారులు సమాచారం అందజేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. మృతుడికి తల్లిదండ్రులు కరువయ్య, లచ్చమ్మలు భార్య దివ్యభారతి, కుమార్తెలు లేఖ్య, హర్షిణీలు ఉన్నారు.

తమిళనాడులో జిల్లావాసి దుర్మరణం

తాత (ఫైల్)

రణస్థలం రూరల్ : మండలంలోని తిరుపతిపాలెంకు చెందిన ఆకుల తాత (79) తమిళనాడు రాష్ట్రం శ్రీరంగం సమీపంలో సోమవారం రాత్రి మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 4న కుమారుడు ఆకుల అప్పలనాయుడు, గ్రామస్తులు 23 మందితో కలసి బస్‌లో శబరిమల యాత్రకు వెళ్లారు. అయ్యప్పస్వామిని దర్శించుకొని తిరిగి వస్తుండగా... శ్రీరంగం సమీపంలో రాత్రి 12.30 గంటల సమయంలో కాలకృత్యాల కోసం బస్సు దిగాడు. డివైడర్‌ను దాటుతుండగా వేగంగా వస్తున్న తమిళనాడు బస్ ఢీకొనడంతో ప్రమాద స్థలంలోనే మృత్యువాత పడ్డాడు. మంగళవారం సాయంత్రం మృతదేహం స్వగ్రామానికి తీసుకొస్తున్నారు. మృతుడికి భార్య సన్యాసమ్మ, కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పిట్టపాలెం రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలంలోని పిట్టాపాలెంలో అరబిందో ఫార్మా అనుబంధ సంస్థ పైడిభీమవరం పంచాయతీలోని శ్రేయాస్ ఇండస్ట్రీస్ ఆక్సిస్ క్లినికల్స్ లిమిటెడ్ మద్దతుతో సామాజిక బాధ్యతలో గ్రావెల్ రోడ్డును నిర్మించారు. దీనిని ఎమ్మెల్యే ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే చొరవతో సిఎస్ఆర్ నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మించామని ఆక్సిస్ క్లినికల్స్ లిమిటెడ్ యాజమాన్యం ప్రతినిధులు నిత్యానందరెడ్డి, శరత్ చంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిటిసి కరిమజ్జి రమణ, మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెద్ద రాము నాయుడు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తున్న ఈశ్వరరావు

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

రణస్థలం రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనేదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని బిజెపి జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) అన్నారు. మండలంలోని పాతర్లపల్లి పంచాయతీలో భారత్ వికసిత సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధి పిన్నింటి సాయి కుమార్, జెడ్‌పిటిసి టి.సీతారాం, ఎంపిడిఒ ఆర్.వి. రమణమూర్తి, బిజెపి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె శ్యాంకుమార్, దుక్క ఆదినారాయణ, దన్నాన రాజేంద్ర, కెల్ల మహేష్ పాల్గొన్నారు.

భూ సర్వే చేస్తున్న అధికారులు

యామాలపేటలో భూ సర్వే

నౌపడ: సంతబొమ్మాళి మండలం యామాలపేట పంచాయతీలో జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా సోమవారం అధికారులు సమగ్ర భూ సర్వే చేపట్టారు. సర్పంచ్ ప్రతినిధి ముదిలి సంజీవ్‌కుమార్ ఆధ్వర్యాన రెవెన్యూ, సర్వే అధికారులు డ్రోన్ ద్వారా భూముల సర్వే నంబర్ల హద్దులను గుర్తించారు. అలాగే డిజిటల్ మ్యాప్ ద్వారా యజమాని భూముల వివరాలను రికార్డు చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే సమగ్ర భూ సర్వే ద్వారా గ్రామాల్లోని రెవెన్యూ, భూ సమస్యలు పరిష్కారం సులభతరం అవుతుందని సంజీవ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగూరు మధుసూదనరావు, వైస్ సర్పంచ్ జగన్నాథరావు, కార్యదర్శి కేశవరావు, విఆర్ఒ మంగులు, గిరి, అనిల్, ప్రసాద్, భీమరాజు పాల్గొన్నారు.

యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కార్తీక మాసం నాలుగో సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయాలకు వచ్చే యాత్రికులకు ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ఈ మేరకు నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్‌జిఒ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు పాల్గొని మాట్లాడారు. ఎస్-ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

అన్నదానం చేస్తున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి
www.prajasakti.com

మాట్లాడుతున్న ఎడిఎ శ్రీనివాసరావు

ప్రతి గింజా కొనుగోలు

ప్రజాశక్తి- జి.సిగడాం

రైతుల వద్ద ఉన్న ఆఖరు గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని ఎడిఎ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి లక్ష్యం లేకుండా రైతుల వద్ద ఉన్న ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే ట్యాగింగ్ చేసిన మిల్లులకు ట్రాక్టర్ల ద్వారా తరలించాలన్నారు. ట్రక్ షీట్ వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శారద, ఎంపిపి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, వ్యవసాయ సలహాదారులు మక్కా వెంకటరావు, వైస్ ఎంపిపి తోలేటి వెంకటరావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కరువు జిల్లాగా ప్రకటించాలి

ప్రజాశక్తి- పలాస

ఈ ఏడాది వర్షపాతం తక్కువ కారణంగా జిల్లావ్యాప్తంగా కరువు ఛాయలు ఆలుముకున్నాయని, జిల్లాను కరువు జిల్లాగా తక్షణమే ప్రకటిస్తూ, యుద్ధప్రతిపాదికన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలో రైతాంగాన్ని ఆదుకోవాలని కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంటల కోసం చేసిన రుణాలను తక్షణమే మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ అప్పలరాజు, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ముగ్గురు ప్రభుత్వ బాధ్యులుగా రైతులకు ఎటువంటి ప్రయోజనం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న గిరిబాబు

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి- పలాస

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 14న పలాస పర్యటనలో భాగంగా మున్సిపాలిటీలో పారిశుధ్యంపై దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. సోమవారం ఏడు ప్రొక్లెయినర్లు, ట్రాక్టర్ల సహాయంతో పారిశుధ్యం పనులు చేపడుతున్నామన్నారు. రోడ్లకు ఇరువైపులా చెత్త చెదారాన్ని తొలగిస్తామని చెప్పారు. సిఎం రోడ్డు షోలో భాగంగా కిడ్నీ ఆస్పత్రి నుంచి రైల్వే క్రీడా మైదానం వరకు చేపడుతున్న నేపథ్యంలో కాశీబుగ్గ సాయిబాబా మందిరం వద్ద పాడైన రోడ్డుకు మున్సిపల్ నిధులతో మరమ్మతులు చేపట్టామని చెప్పారు. అనంతరం పార్కింగ్, కిడ్నీ ఆస్పత్రి, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, డిఇ సునీల్‌కుమార్, ఎఇ అవినాష్, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాజీ సిఎం చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని శ్రీనివాసాచార్యులపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు అన్నారు. మండలంలోని ఈసర్లపేటలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, యువతకు ఉపాధి లేక వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి కార్పొరేషన్లను ప్రభుత్వ నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు వచ్చే కేంద్ర నిధులు దారి మళ్లించడంతో పల్లెల ప్రగతి నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి ఎక్కడ?

పురపాలక సంఘం 11వ వార్డు పరిధిలోని వాంబే కాలనీలో టిడిపి యువ నాయకుడు నాగళ్ల మురళీధర్ ఆధ్వర్యాన బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో రాడ విజయ్‌కుమార్, గుండు కరుణాకర్, రాచకొండ రాజు, అశోక్ పాల్గొన్నారు.

మండలంలోని బొబ్బిలిపేటలో టిడిపి జిల్లా కార్యదర్శి సనపల ఢిల్లేశ్వరరావురు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫేస్టోతో కూడిన పోస్టర్లను పంపిణీ చేశారు.

ఆమదాలవలస: పోస్టర్‌ను అందజేస్తున్న ఢిల్లేశ్వరరావు

కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, పేడాడ లక్షుంనాయుడు, వడ్డాది గురుమూర్తి, సీపాన హరీష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నహరిశ్చంద్రపురంలో నియోజకవర్గ తెలుగు యువత మహిళా అధ్యక్షులు పూజారి శైలజ బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని చీపుర్లపాడు, కోటబొమ్మాళి, తిలారు, సరియాపల్లి గ్రామాల్లో మేనిఫేస్టో పోస్టర్లను పంపిణీ చేశారు.

గ్రానైట్ అనుమతులు రద్దు చేయాలి

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి భూగర్భ గనుల శాఖా కార్యాలయం పరిధిలోని మెళియాపుట్టి మండలం పడ్డ రెవెన్యూ సర్వే నంబరు 1 ఇంద్రాది కొండపై మంజూరు చేసిన గ్రానైట్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరుతు సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు టెక్కలి మైన్స్ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి సోమవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఎడిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మర్రిపాడు పంచాయతీ జలకలింగు పురం, ముకుందపురం, దీనబంధుపురం గ్రామాలకు చెందిన ఆదివాసీలకు భూములున్నాయని అన్నారు. వీటిపై ఆధారపడి కొన్ని కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. కొండపై ఇండియాద్రి అమ్మవారు ఉందని,ఇటువంటి కొండపై అక్రమంగా

ఎడికి వినతిపత్రం అందజేస్తున్న మాధవరావు

అనుమతులు మంజూరు చేశారని వివరించారు. ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా అనుమతులను ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. అక్రమంగా మంజూరు చేసిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని చేశారు. ఈయనతో పాటు ముకుందపురం సర్పంచ్ సవర భాస్కరరావు, గ్రామ పెద్దలు గౌరేసు, నూకయ్య, సోమేశ్, మోహనరావు ఉన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాఘవ, కళ్యాణి అప్పలరాజు, జె.గురుమూర్తిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్.పార్థసారథి, ఆర్.గణేష్, ఎ.మనీంద్ర, కె.రామచంద్ర, సీతమ్మ, ఎరమణ, ఇందిరా, సూర్యకల, పార్వతి, తారక, వెంకట్రావు, ఎఐటియు ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు పాల్గొన్నారు.

22న సుబ్బారావు పాణిగ్రాహి వర్ధంతి

ప్రజాశక్తి- పలాస

మండలంలోని బొడ్డపాడులో ఈ నెల 22న విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రహి 54వ వర్ధంతిని నిర్వహిస్తున్నామని అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ తెలిపారు. సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ప్రచార యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాణిగ్రాహి జీవితం నిత్య పోరాట చైతన్యమన్నారు. శ్రీకాకుళం ఉద్యమం రాజ్యం నిర్బంధాన్ని ప్రయోగించినప్పుడు చంకలో జముకు వేసుకొని రాష్ట్రవ్యాప్తంగా కథను ప్రదర్శించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా

ప్రచారం చేస్తున్న నాయకులు

నాయకులు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, పలు ప్రజా సంఘాల నాయకులు రాపాక మాధవరావు, బర్ల గోపి, సార జగన్, పోతనపల్లి మల్లిబాబు, బర్ల శారద, వరాలు, స్వర్ణ లక్ష్మి, జగన్, సఖి, మోహన్ విఘ్నేశు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

17న జాతీయ పెన్షనర్స్ డే

ఆమదాలవలస : ఈ నెల 17న జాతీయ పెన్షనర్స్ డేను పెన్షనర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ విశ్రాంత పర్సన్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు పట్టణంలోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సురవరపు సిమ్మినాయుడు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధనరావు సంఘ కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. జమ ఖర్చులు సంఘం కోశాధికారి హెచ్.వి.సత్యనారాయణ ప్రవేశపెట్టారు. నివేదికలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ప్రతినెలా 1వ తేదీనే పెన్షన్లు చెల్లించాలని, బకాయి పడిన డిఎ ఎరియర్లు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యవర్గ సభ్యులు తహశీల్దార్ గణపతిరావును కలిశారు. సంఘం కార్యాలయ నిమిత్తం కొంత స్థలాన్ని మంజూరు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి మోహనరావు, చంద్రశేఖర్, బి.వి.రమణ, కె.సంజీవరావు, కె.జనార్ధనరావు, ఎస్.వాసుదేవరావు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఒకేచోట ఇళ్లు కేటాయించాలి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం ఆటో కార్మికులకు ప్రస్తుతం కేటాయించిన స్థలం మార్చి అందరికీ ఒకేచోట స్థలం కేటాయించాలని ఆటో యూనియన్ నాయకులు ఉలాసి ఎర్రయ్య రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన స్పందనలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉన్న తమకు ప్రస్తుతం ఇచ్చిన స్థలాలు ఉబి గుంటలో ఇళ్లు ఇచ్చారని, ఇక్కడ నిర్మిస్తే ఇబ్బందులు పడతామని అన్నారు. 180 కుటుంబాలు ఉన్నాయని, 35 మందికే స్థలాలు మంజూరు చేశారని, అందరికీ న్యాయం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో కొండ శంకర్‌రెడ్డి, బడే మోహన్, గోవింద్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

జి.సిగడాం : ఓటు హక్కు వినియోగంపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని మండల రెవెన్యూ అధికారి రామచంద్రరావు అన్నారు. జి.సిగడాంలో మొబైల్ ఇవిఎం డిమానిస్ట్రేషన్ వాహనం ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. మనం వేసే ఓటు ఎక్కడ కనిపిస్తుంది, ఎలా చూసుకోవాలి, ఎలా వచ్చి రిసిప్ట్ వస్తుంది, ఎలా వేయాలి అనే దానిపై వివరించారు. కార్యక్రమంలో బిఎల్‌ఒ నరసింగరావు, సాహు, గున చంద్రశేఖర్, మధులత, మన్మథరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రామచంద్రరావు

రాష్ట్రస్థాయి పోటీలకు మాణిక్యపురం విద్యార్థులు

ప్రజాశక్తి- కవిటి

దుదిస్టి దీపక్ దొలాయి

స్కూల్ గేమ్స్ అండర్ -17 త్రోబాల్, అథ్లెటిక్స్ విభాగంలో మాణిక్యపురం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.సుమలత తెలిపారు. నంద్యాల వేదికగా ఈ నెల 12 నుంచి 14 వరకు జరగనున్న అండర్-17 త్రోబాల్ పోటీలకు తొమ్మిదో తరగతి చదువుతున్న దీపక్ దొలాయి, అండర్-17 అథ్లెటిక్స్ విభాగంలో పదో తరగతి విద్యార్థి పొదిలాపు దుదిస్టి ఎంపికైనట్లు పేర్కొన్నారు. అందుకు సహరించిన వ్యాయామ ఉపాధ్యాయులు రవి మహంతి, ఎం.తోటారావులను సర్పంచ్ లలితా దేవరాజ్ సాహు, ఎంఇఒ ధనుంజయ మజ్జి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

నగదును అందజేస్తున్న ఎంపిపి దానయ్య

ఎంపిపి పరామర్శ

ప్రజాశక్తి- మందస

మండలంలోని భేతాళపురానికి చెందిన తెప్పల జానికామ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న దానయ్య మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గంగువాడకు గుంటు రామస్వామి కుటుంబ సభ్యులనూ పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బాలిగాం పిఎసిఎస్ చైర్మన్ సోర్ర ఢిల్లేశ్వరరావు, వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఉద్దానం క్లస్టర్ ఇన్‌ఛార్జి దున్న హరికృష్ణ, సచివాలయం కన్వీనర్ ఆడతాల మనోజ్, సర్పంచ్ మామిడి సింహాద్రి, పి.కూర్మారావు, పితాబరం, అప్పలస్వామి, దామోదర్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న జగనన్న ఇళ్లను నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణశాఖ ఎఇ కె.లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని అల్లెనలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. అనంతరం ఐకెపి ఎపిఎంతో చర్చించారు. గృహ లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల పూర్తికి అవగాహన కల్పించాలన్నారు. ఆయనతోపాటు సర్పంచ్ ప్రతినిధి జడ్డు మహేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సంతోషి, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాంప్రసాద్‌లు ఉన్నారు.

1న జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ నాయుకుడు సామ సంజీవరావు ప్రభుత్వానికి ఒక ప్రకటన డిమాండ్ చేశారు. సకాలంలో జీతాలు అందకపోవడంతో పిల్లల చదువుల కోసం, ఇతర సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ఈయనతో పాటు జిల్లా కార్యదర్శి వై.వాసుదేవరావు, జి.నారాయణరావు, బి.ఆనందరావు, పి.సింహాచలం ఉన్నారు.